## క్లుప్తంగా

### నేడు హైదరాబాద్‌లో ధర్నా

నల్లగొండ టౌన్ : మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హైదరాబాద్‌లో తలపెట్టిన ధర్నాలో కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టి.కృష్ణ, ఎండీ .జానీ, పాక శ్రీను, నరేందర్, దయాకర్, సర్దార్, లింగయ్య, యాదమ్మ, మంగ, శ్రీనివాస్‌రెడ్డి, అజీముద్దిన్, నాగరాజు, విజయ్, మహేష్,, జానయ్య పాల్గొన్నారు.

### వాసవి, వనితా క్లబ్ వితరణ

నకిరేకల్ : నకిరేకల్‌లోని వాసవి, వనితా క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నకిరేకల్‌లో రైతులకు కూరగాయల విత్తనాలు, వృద్ధ మహిళలకు చీరలు, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం మాజీ సైనికులను సన్మానించారు. పట్టణ శివారులో ప్రాంతాల్లో స్వాగత బోర్డులను ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బ్రహ్మదేవర పద్మాకృష్ణమూర్తి, జిల్లా ప్రతినిధి మేడి రామకృష్ణ, క్లబ్ ప్రతినిధులు ఉప్పల వెంకటరమణ, కలకోట లక్ష్మయ్య, సత్యనారాయణ, పాలకుర్తి గాయిత్రి, బొల్లం కృష్ణమూర్తి, బొల్లం శోభ, కందగట్ల భవాని, పోలవరం వెంకట శ్రీనివాస్, రంగనాథ్, పురుషోత్తం, గుండా శ్రీధర్ పాల్గొన్నారు.

### భూమి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

కనగల్ : కనగల్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వెంట తమ భూమిని ఆక్రమించిన మాజీ సర్పంచ్, ప్రస్తుత జెడ్పీటీసీ కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకుని తమ భూమిని ఇప్పించాలని బాధిత రైతులు కోరారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడారు. మండల కేంద్రానికి చెందిన నీలకంఠం ముసలయ్య, లింగయ్యకు చెందిన సర్వే నంబర్ 627లో ఉన్న 9గుంటల భూమిని ఇదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులకు విక్రయించినట్లు తెలిపారు. ఇటీవల వారి వారసులు అయిన తాము భూ పంపిణీ చేసుకోవడంతో 4 గుంటల భూమి సదరు వ్యక్తి ఆధీనంలో ఉందని తేలిందన్నారు. ఈ విషయమై తాము అడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. రైతులు నీలకంఠం జానమ్మ, రాములమ్మ, సత్తమ్మ, పద్మ, గోపాల్, సైదులు, రామలింగయ్యలు ఉన్నారు.

### డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి

నల్లగొండ టూటౌన్ : డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నల్లగొండ పట్టణంలోని పద్మనగర్ కాలనీలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం 9 సంవత్సరాల కాలంలో అన్ని వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, గుర్రం వెంకటేశ్వర్లు, బొజ్జ నాగరాజు, రావిరాల వెంకట్, దాసరి సాయి పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

శాలిగౌరారం : ముదిరాజు కులస్తులను ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దూషించడాన్ని నిరసిస్తూ ముదిరాజు సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు సంక్షేమ సమితి నాయకులు సినేటి శ్రీనివాసులు, నాగరాజు, యాదగిరి, నగేశ్, నరేశ్, వెంకన్న, గణేశ్, రమేశ్, రాకేశ్, రాజశేఖర్, భాస్కర్, రామకృష్ణ, మహేశ్, శ్రీకాంత్, శివశంకర్, రాజు, పవన్, మధు, సురేశ్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

### ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు జననం



ఒకే కాన్పులో జన్మించిన ముగ్గురు పిల్లలు

చిట్యాల : పట్టణానికి చెందిన సంగిశెట్టి సహదేవులు కుమార్తె మిర్యాల స్వాతి ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చింది. స్వాతి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో వారం రోజుల క్రితం కాన్పు కాగా సోమవారం తల్లిగారి ఇల్లయిన చిట్యాలలోని సాయి ద్వారకాపురికాలనీకి తన ముగ్గురు పిల్లలతో వచ్చింది. ముగ్గురు పిల్లల్లో ఇద్దరు అమ్మాయిలు కాగా ఓ బాబు. వీరిని చూడడానికి స్థానికులు ఆసక్తిగా తరలివచ్చారు.

### విద్యార్థులకు సన్మానం

మర్రిగూడ : విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను ఆయన సందర్శించి పాఠశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఆంజనేయులు ఎస్ఎంసీ చైర్మన్ పందుల కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దగా పడుతున్న రైతన్నలు !

- క్వింటాకు దాదాపు 10 కిలోలకు పైగా ధాన్యం కోత
- తీవ్రంగా నష్టపోతున్న రైతులు
- న్యాయం చేయాలని వేడుకోలు



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు, పీఏసీఎస్ డైరెక్టర్లు (ఫైల్)

మర్రిగూడ : రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే ఆ కేంద్రాల్లో అమ్మిన ధాన్యానికి తూకం వేసే సమయంలో చెప్పిన దానికంటే అదనంగా కోతలు విధిస్తుండడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. మర్రిగూడ మండలంలోని శివన్నగూడ ఎఫ్ఏసీఎస్ (రైతు సేవా సహకార సంఘం), మర్రిగూడ పీఏసీఎస్(ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా వీటి పరిధిలో కుదభాక్షపల్లి, నామాపురం, యరగండ్లపల్లి సబ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. మర్రిగూడ, యరగండ్లపల్లిలో కొనుగోలు కేంద్రాల్లో క్వింటాకు పది కిలోలకు పైగా ధాన్యం తూకంలో కోతలు విధించినట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఎమ్మెల్యేకు వినతి**

నల్లగొండ, చెన్నారం, పురంపల్లి, పాల్వాయి, నర్సర్లపల్లి, మైనంపల్లి, చిన్నఅడిశర్లపల్లి, కొండమల్లేపల్లి, గుమ్మడవల్లిలో 2 ఇలా మొత్తం పది రైస్ మిల్లులకు 111 లారీల ద్వారా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం రవాణా చేశారు. అందులో అత్యధికంగా నల్లగొండలోని మిల్లు వారు పది కిలోలకు పైగా, పాల్వాయి గ్రామంలోని రైస్ మిల్లు వారు కేజిన్నర కోత విధించారని రైతులు ఆరోపిస్తున్నారు. తమ ప్రమేయం లేకుండా పది కిలోలకు పైగా కోతలు ఎలా విధిస్తారని పీఏసీఎస్ సీఈఓ, చైర్మన్లను రైతులు ప్రశ్నిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ తహసీల్దార్ దేవులపల్లి వెంకటేశ్వర్లుకు ఈ నెల 16న రైతులు, డైరెక్టర్లు వినతిపత్రం అందజేశారు. 20న పీఏసీఎస్ కార్యాలయానికి గేటుకు తాళం వేసి సిబ్బందిని నిర్బంధించారు. మర్రిగూడకు ఎమ్మెల్యే వచ్చిన సమయంతో రైతులు కలిసి వినతిపత్రం అందజేశారు. అదనపు కలెక్టర్‌తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

**1.95 టన్నుల ధాన్యం తరుగు..**

మర్రిగూడ కొనుగోలు కేంద్రంలో 18.20 టన్నులు, యరగండ్లపల్లిలో 13.25 టన్నుల ధాన్యం మొత్తం 31.46 టన్నుల ధాన్యాన్ని 629 మంది రైతుల నుంచి కొనుగోలు చేశారు. ముందుగా 40 కేజీల బ్యాగ్‌కు కేజీ కోత విధిస్తామని నిర్వాహకులు చెప్పారు. అందుకు రైతులు కూడా ఒప్పుకున్నారు. తీరా బిల్లులు చెల్లిస్తున్న సమయంలో పది కిలోలకు పైగా కోతలు విధించారని రైతులు ఆరోపిస్తున్నారు. ఓల్డ్ ట్రక్‌షీట్, న్యూ ట్రక్ షీట్లలో బ్యాగ్‌ల సంఖ్యను వేర్వేరుగా నమోదు చేయడంతో ప్రాథమిక కోతలు ఇక్కడే విధించినట్లు రైతులు పేర్కొంటున్నారు. 1.95 టన్నుల ధాన్యం తరుగు కోతలు తీయడంతో రూ.40.35 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రూ.23వేల నష్టం వచ్చింది**



"ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ సభ్యుడిగా ఉన్నప్పటికీ నా ధాన్యం కూడా అధిక తరుగు తీయడంతో రూ.23వేలు నష్టం వాటిల్లింది. ఇదేంటని ప్రశ్నిస్తే మిల్లర్లే కోత విధించారు మేము చేసేది ఏంలేదని సమాధానం చెబుతున్నారు.

-ఉప్పునూతల మల్లయ్య, పీఏసీఎస్ డైరెక్టర్

**11 బస్తాల కోత విధించారు**



"దాదాపు నెలరోజులు కొనుగోలు కేంద్రంలో ధాన్యం ఉంచాం. 72 క్వింటాళ్లకు 181 బస్తాల్లో ధాన్యం ఉన్నప్పటికీ 11 బస్తాలు తరుగు తీశామని చెబుతున్నారు. ఇంత కోతలు విధిస్తే రైతుల కష్టానికి ఫలితం ఏముంది. ఇదెక్కడి అన్యాయం.

-వల్లకొండ చంద్రకళ, నర్సింహాపురం

**మిల్లుల వద్దే కోతలు**

"కొనుగోలు సమయంలో రైతుల నుంచి కేజీ, కేజీన్నర మధ్యలోనే తరుగు తీశారు. మిల్లులకు తరలించినప్పుడు ధాన్యం అధిక తేమ ఉందని మిల్లర్లే కోతలు విధించారు. కేంద్రాల వద్ద ఎలాంటి పొరపాట్లు జరగలేదు.

-శ్రీనివాస్, పీఏసీఎస్ సీఈఓ

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



అదనపు కలెక్టర్ కుష్బూగుప్తాకు వినతిపత్రం ఇస్తున్న పెన్షనర్లు

నల్లగొండ టూటౌన్ : పెన్షనర్లకు పూర్తిస్థాయి హెల్త్ స్కీం అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు సోమవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. పెన్షనర్ల మూత వేతనం నుంచి ఒక శాతం మినహాయించి హెల్త్ స్కీం అమలుచేయాలని కోరారు. పెన్షనర్ల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జి. వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జెల్లా శ్రీశైలం, ఆర్.అమృతారెడ్డి, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు సోమవారం అదనపు కలెక్టర్ కుష్బూగుప్తాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జి.వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జె.శ్రీశైలం, గౌరవాధ్యక్షుడు ఎస్.రంగయ్య, జి.నారాయణరెడ్డి, కె.రామలింగం, మోహన్‌రావు, ఆంజనేయులు, ఎం.కృష్ణయ్య, ఎండీ.హుసేన్, వెంకట్‌రెడ్డి, అమృతారెడ్డి, జి.సత్యం, యాదా వాసుదేవ్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**రిటైర్డు ఉద్యోగుల వినతి**

నకిరేకల్ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రిటైర్డు ఉద్యోగులు సోమవారం నకిరేకల్ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. సంఘం అధ్యక్షుడు పసల మరియదాస్, కార్యదర్శి కందుల సోమయ్య, కోశాధికారి కనుకుల భిక్షంరెడ్డి, బాదిని లింగయ్య తదితరులు ఉన్నారు.

**రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి**

చిట్యాల : రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చిట్యాల మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు వేలుపల్లి సుదర్శన్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డీఆర్‌లు, రెండో పీఆర్‌సీ పెంచిన తేదీ నుంచి ఐఆర్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న పెన్షనర్ల బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు వీరమళ్ల లింగయ్య, కందిమళ్ల కృష్ణారెడ్డి, కె.నారాయణ, రావు సుధాకర్‌రావు, పిశాటి సత్తిరెడ్డి పాల్గొన్నారు.

### ఎన్నికలు నిర్వహించాలి

చిట్యాల : వెలిమినేడు గ్రామంలోని పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మతోపాటు సంఘం మాజీ చైర్మన్, సంఘం ప్రస్తుత ఏడుగురు డైరెక్టర్లు, పాడి రైతులు సోమవారం సహకార సంఘం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సంఘం కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. సంఘం మాజీ చైర్మన్ కర్నాటి మల్లారెడ్డి, డైరెక్టర్‌లు మారగోని యాదయ్య, దేవిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మేడగాని అంజయ్య, ఏర్పుల నర్సింహ, మద్దెపురం లింగస్వామి, ఏనుగు చంద్రకళ, పాడి రైతులు చీమల శ్రీనివాస్, పటేల్, శంభయ్య, నెల్లికంటి నర్సింహ, చిరగోని లింగయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

## ఛత్రపతి సాహు మహరాజ్‌కు నివాళి



చిట్యాల : పూలమాల వేస్తున్న బీఎస్పీ నాయకులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో స్వేరోస్ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఛత్రపతి సాహు మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సాహు మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలహీన వర్గాల రిజర్వేషన్లు, అంటరానితం, సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి సాహు మహరాజ్ కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్, సంతోష్, ప్రవీణ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : ఛత్రపతి సాహు మహరాజ్ జయంతిని చిట్యాలలో బీఎస్పీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి సాహుమహరాజ్ చిత్రపటానికి బీఎస్పీ మండల అధ్యక్షుడు గ్యార శేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల భవాని, ఉంద్రాతి ఎల్లయ్య, గాదె ఎల్లేష్, సుక్క నర్సింహ, బోయ అభినవ్, జిట్ట లింగస్వామి, నకిరేకంటి శేఖర్ పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నల్లగొండ టౌన్ : విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ ఇప్పటివరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేయలేదని, సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయడంతోపాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, సురేష్, రవి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయం



అవగాహన కల్పిస్తున్న మొదటి అదనపు జిల్లా జడ్జి ఎ.జయరాజు

రామగిరి(నల్లగొండ) : డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నల్లగొండ మొదటి అదనపు కోర్టు జిల్లా జడ్జి ఎ.జయరాజు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని గౌతమి జూనియర్, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల కేసులో శిక్షార్హులైతే బెయిల్ పొందడం కూడా కష్టమన్నారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి బి.దీప్తి, అసిస్టెంట్ ప్రొఫెసర్(సైకియాట్రి) వి.సరిత, వన్‌టౌన్ సీఐ పిఎన్‌డి ప్రసాద్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎం.ప్రవీణ్‌కుమార్, ప్రిన్సిపాల్ రంగారెడ్డి, మెడికల్ కళాశాల సిబ్బంది డాక్టర్ శివకుమార్, డాక్టర్ రాధాకృష్ణ, డాక్టర్ నాజిర్ తదితరులు పాల్గొన్నారు.

**మాదక ద్రవ్యాల నివారణపై ర్యాలీ**

నల్లగొండ క్రైం : మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని నల్లగొండ డీఎస్పీ నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలో పోలీసులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు పలు విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ జడ్జి జయరాజు, సీఐ పీఎన్‌డీ ప్రసాద్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, సీడీపీఓ నిర్మల పాల్గొన్నారు.

**● గోరింటాకు పండుగ**



చేతులకు వేసుకున్న గోరింటాకును చూపిస్తున్న మహిళలు

రామగిరి(నల్లగొండ) : ఆషాడమాసం సందర్భంగా నల్లగొండ పట్టణంలోని ముషంపల్లి రోడ్డు మధురానగర్ కాలనీలో సోమవారం గోరింటాకు పండుగను జరుపుకున్నారు. కాలనీకి చెందిన మహిళలంతా ఒక్కచోట కూర్చొని తమ చేతులకు వివిధ రకాల ఆకృతులలో గోరింటాకును పూసుకున్నారు. అనంతరం కాలనీలో గోరింటాకు మొక్కలను నాటారు.

### ఆర్థికసాయం అందజేత

శాలిగౌరారం : అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిన మండలంలోని రామాంజాపురం గ్రామానికి చెందిన జటంగి వెంకన్న కుటుంబానికి గ్రామానికి చెందిన ట్రాక్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం రూ.25 వేలు నగదు అందజేశారు. కార్యక్రమంలో ట్రాక్టర్స్ యూనియన్ అధ్యక్షుడు కొత్త వెంకట్‌రెడ్డి, గ్రామ ట్రాక్టర్ యూనియన్ సభ్యులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా




నల్లగొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

నల్లగొండ రూరల్ : పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం భూములను నామమాత్రం ధరతో పరిశ్రమలకు, పారిశ్రామికవేత్తలకు ఇస్తూ పేదలకు ఇళ్ల స్థలాలకు ఇవ్వకపోవడం దారుణమన్నారు. పట్టణంలో గుట్ట వెంట ఉన్న ప్రభుత్వ భూములను పేదల ఇళ్ల స్థలాలకు ఇవ్వాలని కోరారు. పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వనిదే అన్నారు. సొంత జాగ ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు ఇస్తామని నేడు రూ.3లక్షలే ఇస్తామని ప్రకటించడం సరికాదన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం సీపీఐ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, లొడంగి శ్రవణ్, పబ్బు వీరస్వామి, గాదెపాక రమేష్, లెనిన్, సుజాత, గౌస్య, నసత్‌బేగం, నర్మద, ఫాతిమా, రాధ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : సొంత ఇంటి స్థలం ఉన్నవారికి ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పార్టీ జిల్లా నాయకురాలు కందాల ప్రమీల పాల్గొని మాట్లాడుతూ నకిరేకల్ మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన వారికి ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, నాయకులు మర్రి వెంకటయ్య, వంటెపాక వెంకటేశ్వర్లు, పుట్ట సత్తయ్య, కొప్పుల అంజయ్య, బహురోజు ఇందిర, ఏర్పుల తాజేశ్వర్, గింజల లక్ష్మీ, అక్కెనపల్లి సైదులు, గంధమల్ల బాలస్వామి, మర్రి బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : అర్హులైన ఇళ్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ చిట్యాల తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులుకు సోమవారం సీపీఎం, కేవీపీఎస్, చేతివృత్తిదారుల సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ అవిశెట్టి శంకరయ్య, వ్యవసాయ కార్మిక, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహ, నాయకులు బొబ్బలి సుధాకర్‌రెడ్డి, కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, దూడల యాదయ్య పాల్గొన్నారు.

## పశుమిత్రలకు వేతనాలు నిర్ణయించాలి



సామూహిక నిరాహార దీక్ష చేస్తున్న పశుమిత్రలు

నల్లగొండ టౌన్ : రాష్ట్రంలో పనిచేస్తున్న పశుమిత్రలకు వేతనాలు నిర్ణయించాలని పశుమిత్ర వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట పశుమిత్రలు సామూహిక నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ పశువైద్య శాఖలో ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మూగజీవాలకు వైద్య సేవలను అందిస్తున్న పశుమిత్రల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కనీస వేతనం నిర్ణయించడంతోపాటు ఈఎస్ఐ, పీఎఫ్, టీఏ, డీఏ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు పచ్చిపాల మనీషా, కార్యదర్శి అండెం సునీత, కొండా శ్రీదేవి, దుర్గాభవాని, వై.సరిత, ఎస్.సంధ్య, విజయ, దుర్గ, సుమలత, వాణి, మాధవి, కృష్ణవేణి, పాల్గొన్నారు.

### తేరట్‌పల్లిలో బడి బాట

చండూరు(గట్టుప్పల్ ) : గట్టుప్పల్ మండలంలోని తేరట్‌పల్లిలో కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను వ్యవసాయ పనులకు తీసుకెళ్తున్నారు. సమాచారం తెలుసుకున్న ఉపాధ్యాయులు సోమవారం రెండో విడత బడి బాట కార్యక్రమంలో భాగంగా వారి దగ్గరకు వెళ్లి నచ్చజెప్పి తిరిగి పాఠశాలకు వచ్చేలా చేశారు. ఉపాధ్యాయుడు లచ్చిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్‌సీఓను సస్పెండ్ చేయాలి

నల్లగొండ టౌన్ : శిథిలావస్థలో ఉన్న అద్దె భవనాల్లో గురుకులాలను నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న గురుకులాల సంస్థ రీజినల్ కోఆర్డినేటర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్‌సీఓ కార్యాలయం ఎదుట బీసీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు కాసులకు కక్కుర్తి పడి పాత భవనాలను అద్దెకు తీసుకుని నడిపిస్తున్నారన్నారు. తాళ్లపల్లి సురేష్, పోలగోని వెంకటేశ్‌గౌడ్, సంతాల శంబయ్య, కర్నాటి యాదగిరి, లక్ష్మీనారాయణ, రవి, వెంకన్న, ఆంజనేయులు, శ్రీనివాస్, రమేష్, మహేష్ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న బీసీ సంఘం నాయకులు

### నిరుపేద కుటుంబానికి చేయూత



సాయం అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

నకిరేకల్ : మున్సిపల్ కేంద్రంలోని అయోధ్యనగర్‌లో నివాసం ఉంటున్న అయిటిపాముల రమేష్-కల్యాణి దంపతులు నిరుపేద కుటుంబానికి చెందిన వారు. రమేష్ తల్లి నాగమ్మకు కంటి చూపు లేదు. రమేష్‌కు కాళ్లలోని నరం రక్తం గడ్డ కట్టి ఇన్ఫెక్షన్ అయింది. పదేళ్లుగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నాడు. లిటిల్ సో ల్జర్ ఫౌండేషన్ ప్రతినిధులు బాధిత కుటుంబానికి సోమవారం రూ.10 వేలు, 25 కేజీల బియ్యం, 2 నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, పున్న అశ్విన్, ప్రసాద్, ప్రవీణ్, కృష్ణప్రసాద్, శ్రీకాంత్, సైదులు, సతీష్, శ్రీనివాస్, ఆసిఫ్, క్రాంతి పాల్గొన్నారు.

### పాఠశాలలో ఆకతాయిల అనైతిక చర్యలు

కేతపల్లి : చీకటిగూడెం ప్రాథమిక పాఠశాలలో సెలవు రోజుల్లో ఆకతాయిలు అనైతిక చర్యలకు పాల్పడుతున్నారు. సోమవారం పాఠశాల తెరిచేందుకు వచ్చిన ఉపాధ్యాయులకు వరండాలో గాజు ముక్కలు కనిపించాయి. మరుగుదొడ్ల సమీపంలో మ్యాన్‌హోల్ మూతలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని, గది తాళాన్ని పగులగొట్టేందుకు ప్రయత్నించారని హెచ్ఎం సుశీల తెలిపారు. హెచ్ఎం సమాచారం మేరకు సర్పంచ్ కోట వెంకటేశ్వరావు, ఎంపీటీసీ దాచేపల్లి నర్మదనాగేశ్వరావు, పోలీసులు పాఠశాలను సందర్శించారు.

### ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలి

నల్లగొండ టౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఉన్న ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నింటినీ వెంటనే భర్తీ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో పతాని శ్రీను ఎండీ అక్రం, గుండాల నరేష్, పాలాది కార్తీక్, సుధాకర్, రాము, యాదగిరి పాల్గొన్నారు.

### కొనసాగుతున్న దీక్ష

మునుగోడు : మండలంలోని కిష్టాపురం గ్రామంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ పనులు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామంలో అఖిలపక్ష నాయకులు చేపడుతున్న రిలే నిరాహార దీక్ష సోమవారం కొనసాగింది. ఈ దీక్షలో అఖిలపక్ష నాయకులు, ఫార్మా వ్యతిరేక కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యా సంస్థల బంద్ ప్రశాంతం

చండూరు : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పాఠశాలల బంద్ చండూరు మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో భూతరాజు గణేశ్, జగదీశ్, భాను, రాకేష్, భరత్, భానుప్రసాద్, ఈశ్వర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.


మర్రిగూడ : అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా పలువురు ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు లేక మూతపడిన పాఠశాలలను తెరిపించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, అధిక ఫీజు వసూళ్లను అరికట్టాలని డిమాండ్ చేశారు. సందీప్, చందన్, ఆంజనేయులు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### మదర్ డెయిరీ కమిటీ ఎన్నిక

నకిరేకల్ : మండలంలోని నోముల గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం(మదర్ డెయిరీ) ఎన్నికలు సోమవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కందాల చిన సుగుణమ్మ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా సామ సువర్ణ, రాచకొండ చంద్రమ్మ, మాచర్ల కీర్తన, గుండగోని సైదమ్మలు ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాసా కరుణాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గుడిపాటి బాలనర్సయ్య, మాజీ ఎంపీటీసీ రాచకొండ లింగయ్యగౌడ్, నాయకులు సామ సత్తిరెడ్డి, బాదిన సోమయ్య, సామ రవీందర్ రెడ్డిలు సన్మానించారు.

### పీహెచ్‌సీలకు షుగర్, బీపీ పరీక్ష మిషన్లు అందజేత

కనగల్ : మండల వ్యాప్తంగా ఉన్న పీహెచ్‌సీ సబ్ సెంటర్లకు ప్రభుత్వం సరఫరా చేసిన షుగర్, బీపీ పరీక్ష మిషన్లను సోమవారం కనగల్ ఆస్పత్రిలో ఎంపీపీ కరీంపాష అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీహెచ్‌సీల్లో మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇప్పటికే కనగల్ నూతన పీహెచ్‌సీకి రూ.1.5కోట్ల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరూధిని, రజినీ సూపర్‌వైజర్లు వెంకన్న, పద్మ ఏఎన్ఎమ్ గీతరాణి బీఆర్ఎస్ నాయకులు నక్క వెంకన్న, రాయలగిరి, బుర్రి ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.



మిషన్లు అందజేస్తున్న ఎంపీపీ కరీంపాష